Microloans distribution on July 13, 2009 — Media Coverage (Telugu)

## Andhra Jyoti

### 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయం పంపిణీ

అంబేద్కర్ మైక్రో లోన్స్ డివిజనల్ ఫ్రెండ్స్ ఫర్ ఎడ్యుకేషన్ ఇంటర్నేషనల్ వారి సారథ్యంలో హోప్ ఆఫ్ హ్యూమానిటీ యుఎస్ఎ, ఇండియన్ అమెరికన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని 30 మంది లబ్ధిదారులకు అందచేశారు. అమెరికాలో ఉద్యోగరీత్యా నివశిస్తున్న శైలా బెంజిమన్‌పాల్ తన మాతృదేశం లోని నిరుపేదలకు ఈ ఆర్థిక రుణసహాయాన్ని అందచేసినట్లు సంస్థ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు రిటైర్డ్ ఎఇఎల్‌సి పాస్టర్ శైలా అబ్రహాంలింకన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పుల్లగూర భక్తవత్సలరావు, పుల్లగూర జయశీలరావు, సుందర్, లూకానందపాల్, నవరత్న కుమారి, కాటయ్య, సిరోమణి, వేలూరు ఎంపిటిసి సుబ్బారావు, వరకుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేలూరు గ్రామంలోని గుర్రం జాషువా గ్రంథాలయానికి 3వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సంస్థ సభ్యులు అందచేశారు.



లబ్ధిదారులకు రుణసహాయాన్ని అందచేస్తున్న అబ్రహాంలింకన్

## Eanadu

### రుణాల పంపిణీ

చిలకలూరిపేట: అంబేద్కర్ మైక్రోలోన్స్ డివిజన్ ఫ్రెండ్స్ ఫర్ ఎడ్యుకేషన్ ఇంటర్నేషనల్ సంస్థ సారథ్యంలో హోప్ ఆఫ్ హ్యూమానిటీ యూఎస్ఏ, ఇండియన్ అమెరికన్ అసోసియేషన్‌వారి ఆధ్వర్యంలో సోమవారం నిరుపేదలైన 30 మంది లబ్ధిదారులకు రూ. 2 లక్షల రుణ సహాయాన్ని అందజేశారు. స్థానిక సాంబశివనగర్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి విశ్రాంత ఏఈఎల్‌సీ పాస్టర్ శైలా అబ్రహాం అధ్యక్షత వహించారు.

## Vartha

### లబ్ధిదారులకు రుణాల పంపిణీ

చిలకలూరిపేట, జూలై13, ప్రభాతవార్త: అంబేద్కర్ మైక్రో లోన్స్ డివిజనల్ ఫ్రెండ్స్ ఫర్ ఎడ్యుకేషన్ ఇంటర్నేషనల్ వారి సారథ్యంలో, ఇండియన్ అమెరికన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని సాంబశివనగర్‌లో 30 మంది లబ్దిదారులకు 2లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. అమెరికాలో నివసిస్తున్న బెంజిమన్ పాల్ పేదవారి సహాయార్థం ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్ కె అబ్రహాం లింకన్, పుల్లగూర భక్తవత్సలం, పి నవరత్న కుమారి, శిరోమణి తదితరులు పాల్గొన్నారు.